

హిందూపురం మిట్టమీదపల్లిలో జ్యోతులతో ర్యాలీగా వస్తున్న మహిళలు



జ్ఞానజ్యోతి.. మహర్షి వాల్మీకి

- కలెక్టర్ శ్యాం ప్రసాద్
- ఘనంగా జయంతి వేడుకలు


వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): లోకానికి జ్ఞానాన్ని పంచిన జ్ఞానజ్యోతి వాల్మీకీ మహర్షి అని కలెక్టర్ శ్యాం ప్రసాద్ కొనియాడారు. పుట్టపర్తిలోని ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో ఆయన ప్రసంగించారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరయ్యారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆది కవి వాల్మీకి మహర్షి అని కలెక్టర్ అన్నారు. ఈ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాములు గొప్పతనాన్ని, సద్గుణాలను, నైతిక విలువలను లోకానికి చాటారని అన్నారు. సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో అంశాలను, పాలనా సూత్రాలను రామాయణం ద్వారా తెలియపరిచారని కొనియాడారు. జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమని ఆయన నిరూపించారని అన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఆయనకు కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అన్నారు.


పుట్టపర్తిలో జరిగిన వేడుకలలో ప్రసంగిస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

ఏడువేల సంవత్సరాల క్రితం వాల్మీకి రచించిన రామాయణ మహాకావ్యం సమాజానికి మార్గదర్శి అని అన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. వాల్మీకి యుగ పురుషుడని, శ్రీరామచంద్రుని పాలన ఎలాసాగిందో రామాయణ మహాకావ్యం ద్వారా ఆయన లోకానికి తెలియజేశారని పల్లె రఘునాథరెడ్డి అన్నారు. తన కావ్యం ద్వారా సమాజానికి చక్కని సందేశం ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, వివిధ కార్పొరేషన్‌ల డైరక్టర్లు పత్తి చంద్రశేఖర్, గంగాద్రి, పర్వీన్ బాను, మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వాల్మీకి సంఘం నాయకులు బడముద్దల రంగయ్య, రామాంజినేయులు, వీసీ గంగన్న, రాజు, శ్రీరాములు, రాజప్ప, పుల్లయ్య, ఒలిపి శ్రీనివాసులు, గెనికాని గంగాద్రి, లోచర్ల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా..

వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మడకశిరలో వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పూల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూపురంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వాల్మీకి సర్కిల్‌లో విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మిట్టమీదపల్లిలో మహిళలు జ్యోతులతో ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం, పెనుకొండ, కదిరిలో వివిధ పార్టీల నాయకులు, వాల్మీకి సంఘాల నాయకులు వేడుకలను నిర్వహించారు.


మడకశిరలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, వేదికపై మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ప్రతి ఏటా ఇంతే..!

తొలగించిన వేరుశనగ చూపుతున్న హేమావతికి చెందిన రైతు చంద్రప్ప



వర్షాభావం, తెగుళ్లతో ఎండిపోతున్న వేరుశనగ

కుప్పలు అవుతున్న పెట్టుబడి అప్పులు

ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు

మడకశిర/కుందుర్పి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో వర్షాభావం, తెగుళ్లతో ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంట ఎండిపోతోంది. ఎన్నో ఆశలతో వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంట కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు విలవిల్లాడిపోతున్నారు. ఎకరాకు రూ.30వేల దాకా పెట్టుబడి పెట్టామని, వర్షాభావం, చీడపీడలతో పంట మొత్తం నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తుగా వేరుశనగ సాగు చేసిన రైతులు ప్రస్తుతం వేరుశనగ పంట తొలగిస్తున్నారు. చెట్టుకు 10నుంచి 12కాయలు ఉన్నాయని, అవి కూడా నాణ్యతగా లేవని రైతులు వాపోతున్నారు. పంట సక్రమంగా పండితే ఎకరాకు ఏడు క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రస్తుతం అందులో సగం కూడా వచ్చే పరిస్థితి లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఇదే పరిస్థితి ఉండటంతో కోలుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

అగ్గి తెగులుతో ఇబ్బంది

వేరుశనగను అగ్గి తెగులు పీడిస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణంగా 28 వేల హెక్టార్లు కాగా వర్షాభావంతో 11 వేల హెక్టార్లలోనే సాగైంది. ఈ ఏడాది భారీగా పెట్టుబడులు పెరిగాయని, అందుకు (మిగతా 6లో..)

ప్రతి ఏటా నష్టమే



పంట సాగు చేసిన ప్రతి ఏటా ఏదో రూపంలో రైతుకు నష్టం వాటిల్లుతూనే ఉంది. వేరుశనగతో గట్టెక్కుదామని అధిక వడ్డీకి అప్పులు చేసి, పంట సాగు చేస్తే వర్షాభావం, తెగుళ్లతో పూర్తిగా దెబ్బంది. ఇప్పటికే పంటల సాగుకు చేసిన అప్పులు రెట్టింపు అయ్యాయి. నాకు రెండెకరాల పొలం ఉంది. ఎన్నో ఆశలతో వేరుశనగ పంట సాగు చేశా. తీరా ఊడలు దిగే సమయంలో పదును వర్షం పడకుండా ఉంది. ఇప్పుడు వర్షాలు వచ్చినా దిగుబడి మాత్రం అంతంతమాత్రంగానే ఉంటుంది.

- రంగస్వామి, రైతు, తంబాలహట్టి, అమరాపురం మండలం

పోలీసులకు సవాల్..!

- వరుస చోరీలతో బెంబేలెత్తిస్తున్న దొంగలు
- తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్
- గస్తీ, నిఘా పెంచాలంటున్న ప్రజలు



(వివరాలు 7లో...)

ఐసీడీఎస్ పీడీ సస్పెన్షన్

- శిశుమరణాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం

(వివరాలు 6లో...)

పశు వైద్యాధికారి

పైసల వేట..!

ప్రతి పనికీ కాసులిచ్చుకోవాల్సిందే..

- ఆవేదన వ్యక్తం చేస్తున్న పాడి రైతులు (6లో..)

పెదయ్యస్వామి జలధికి రానున్న మంత్రులు

తాడిమర్రి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్వేడు పట్నంపెదయ్యస్వామి ఉత్సవాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బుధవారం పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. మంత్రులు సత్యకుమార్‌యాదవ్, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ ఉదయం 9గంటలకు తాడిమర్రికి చేరుకుని ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రి శంకరనారాయణ, మాజీఎంపీ గోరంట్ల మాధవ్‌తోపాటు మరికొందరు ఉత్సవాలకు హాజరవుతారన్నారు. తమ అభిమాన నాయకులకు స్వాగతం పలికేందుకు, హెలీక్యాప్టర్ ద్వారా పూలు చల్లించేందుకు ఏర్పాట్లను చేపట్టారు.

10న జిల్లావ్యాప్తంగా బాలికా దినోత్సవం

- ఐసీడీఎస్ పీడీ ప్రమీల

పుట్టపర్తిరూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 10న జిల్లాలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ పీడీ ప్రమీల మంగళవారం ప్రకటనల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి సచివాలయం పరిధిలోని పాఠశాలలో బాలికా హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత తదితరాలపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు మండలస్థాయిలో 10న బహుమతులు అందజేస్తామన్నారు. అదే కార్యక్రమంలో కిశోరి వికాసంలో భాగంగా బాలలకు సంబంధించిన 12 అంశాల గురించి పిల్లలకు వివరిస్తామన్నారు.

ఎన్నేళ్లో వేచిన ఉదయం

నేడు గ్రేడ్-5 కార్యదర్శులకు ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్

ఏళ్ల తరువాత ప్రమోషన్లపై ఆనందం

(వివరాలు 6లో...)

ఉద్యోగాల పేరుతో కోట్ల వసూలు

- హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీ పెట్టిన గొడ్డుమర్రివాసి
- యల్లనూరులో కేసు నమోదు చేసిన పోలీసులు

(వివరాలు మెయిన్‌లో...)

జిల్లాను అగ్రస్థానంలో నిలపండి

- లక్ష్యసాధనలో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు
- గృహ నిర్మాణంపై సమీక్షలో కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తిటౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన గృహనిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై గృహనిర్మాణ సంస్థ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా లక్ష్యసాధనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గృహనిర్మాణ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సాయంత్రం గృహనిర్మాణం సమీక్ష జరుపుతూ పురోగతిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదరవుతున్న ఇబ్బందులను వెంటనే తనకు నివేదించాలన్నారు. లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలాలవారిగా ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరైనవారు, ఇల్లు మంజూరైనా కట్టనివారు జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ఏమాత్రం పురోగతి లేని రామగిరి, కదిరిఅర్బన్, గోరంట్ల, ధర్మవరంఅర్బన్, పెనుకొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో వచ్చేవారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలన్నారు. లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గృహనిర్మాణ సంస్థ అధికారి వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీర్ లక్ష్మీనారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు జి. శ్రీనివాస్, బి. శంకర్, శివకుమార్, వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్


ముంచిన గడ్డి మందు

పిచికారీ చేశాక ఎండిపోయిన వేరుశనగ

నమ్మబలికి రైతుకు అంటగట్టిన ఓ కంపెనీ ప్రతినిధులు

దిగుబడి వచ్చే సమయంలో నష్టపోయిన చిగిచెర్ల రైతు


ఎండిపోయిన వేరుశనగ పంట



పిచికారీ చేసిన మందు ఇదే..

ధర్మవరం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓ రైతు తన పొలంలో కలుపు గడ్డి పోవడానికి మందు పిచికారీ చేస్తే పంటంతా ఎండిపోయిన సంఘటన మండలంలోని చిగిచెర్ల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు తాడిమర్రి సాయినాథ్‌రెడ్డి తన పొలానికి పక్కనే ఉన్న మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని, మూడు నెలల కిందట వేరుశనగ సాగు చేశాడు. సేద్యపు ఖర్చులు సహా విత్తనాలు, పంటకు మందులు పిచికారీ, కలుపుతీత కూలీల ఖర్చు ఇలా అన్నీ కలిపి దాదాపు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాడు. పంట దిగుబడి సమయంలో వరుసగా వర్షాలు కురవడంతో గడ్డి విపరీతంగా పెరిగింది. అదేసమయంలో కళ్యాణదుర్గంలో పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించి బ్రాంచ్ ఉందని, ఓ కంపెనీ ప్రతినిధి గ్రామానికి వచ్చి గడ్డిమందులు, ఇతర రసానియక మందులు సరఫరా చేస్తామని రైతులకు వివరించారు. దీంతో రైతు సాయినాథ్‌రెడ్డి వేరుశగనలో గడ్డి ఉందని తెలపడంతో తీసుకుని ఒక్కసారి పిచికారీ చేయాలని ప్రతినిధులు సూచించారు. ఆ మందుకు రూ.2200వేల డబ్బులు తీసుకున్నారు. ఆ గడ్డి మందు కవర్‌పై చెరకు, మొక్కజొన్నలు ఉండటంతో వేరుశనగకు వేసుకోవాలా వద్దా అని రైతు వారిని అడిగాడు. వారు ఏం ఫర్వాలేదని చెప్పడంతో రైతు సాయినాథ్‌రెడ్డి తన వేరుశనగ పొలంలో ఆ మందును పిచికారీ చేశాడు. వారం తిరగకముందే పంటంతా కాలిపోయినట్లు మాడిపోయింది. దీంతో ఆ రైతు గడ్డి మందు ఇచ్చిన వారికి ఫోన్‌చేశాడు. వారంరోజుల నుంచి ఇదిగో వస్తాం, అదిగో వస్తామని చెబుతున్నారని, ఒక్కోసారి సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేస్తున్నారని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

మోసపోయా



మూడునెలలుగా రాత్రిపగలు కష్టించి కాపాడుకుంటూ వచ్చిన వేరుశనగ పంట గడ్డిమందు పిచికారీ చేయడంతో ఎండిపోతోంది. వేరుశనగలో పిచికారీ చేసేదా కాదా అని అడిగాను. పిచికారీ చేస్తే గడ్డి మాత్రమే ఎండిపోతుందని పంటకు ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. ఆ మందు పిచికారీ చేసిన వారానికే పంటంతా ఎండిపోయింది. రూ.1లక్ష వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయా.

- తాడిమర్రి సాయినాథ్‌రెడ్డి, రైతు, చిగిచెర్ల, ధర్మవరం మండలం

పిచికారీ చేయరాదు

ఫర్టిలైజర్ కంపెనీల నుంచి గ్రామాలకు వచ్చి అనధికారికంగా గడ్డిమందులు, ఇతర రసాయనిక మందులు అమ్మితే రైతులు కొనుగోలు చేయరాదు. దిగుబడికి వచ్చిన వేరుశనగకు అస్సలు గడ్డిమందే పిచికారీ చేయకూడదు. ఎవరైనా గ్రామాలకు వచ్చి మందులు సరఫరా చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం. రైతులు సాగుచేసిన పంటలకు మందులు కొనుగోలు చేస్తే తప్పకుండా రసీదులు పొందాలి. గడ్డిమందులలో ఒకో పంటకు ఒకో రకంగా వాడే పద్ధతులు ఉంటాయి. రైతులు మందులు పిచికారీ చేయాల్సి వస్తే రైతు సేవాకేంద్రంలోని అధికారులను సంప్రదించాలి.

- ముస్తఫా, ఏఓ ధర్మవరం

అనంతలో రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడాపోటీలు

నవంబరు 7న ప్రారంభం.. ఏర్పాట్లు చేయండి: కలెక్టర్ (6లో...)

వాల్మీకి సర్కిల్ అభివృద్ధికి కృషి

రూ.50లక్షల సొంత నిధులతో పనులు

లోకేశ్‌తో వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరింపజేస్తాం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): సొంత నిధులు రూ.50 లక్షలతో పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి జయంతి వేడుకలను ప్రభుత్వం తరఫున నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. వాల్మీకి సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేస్తామన్నారు. వాల్మీకి సర్కిల్‌ను వాణిజ్య సముదాయంగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. అందరి సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తామన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయండి

ప్రతి మండల కేంద్రంలోను దివ్యాంగులకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ఉచిత ఉపకరణాలను పంపిణీ చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచించారు. పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో దివ్యాంగ పిల్లలకు మంగళవారం ఉచితంగా ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, పరికరాలు అందించి వారిని ఆదుకోవాలన్నారు. కాగా పట్టణంలోని వడ్డెకాలనీలో నిర్వహించిన తుమ్మల మారెమ్మ జాతరలో ఎమ్మెల్యే అమిలినేని కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.

నేటి నుంచి రెండో విడత పీజీ అడ్మిషన్లు

అనంతపురం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రెండో విడత పీజీ అడ్మిషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం అవనున్నట్లు అడ్మిషన్ల సంచాలకుడు ప్రొఫెసర్ నరసింహన్ తెలిపారు. మొదటి విడత ప్రక్రియ గతనెల 27న ముగిసింది. తొలివిడతలో ఆర్ట్స్‌లో 56 మంది, సైన్స్‌లో 157 మంది, మొత్తం 213మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు. ఇప్పటికే ఏటా అడ్మిషన్లు తగ్గుతున్నాయన్న వాదనలు ఆయావర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియపై ఆసక్తి నెలకొంది.

చీనీ టన్ను రూ.15 వేలు

అనంతపురం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్ మంగళవారం సీజనల్ చీనీ కాయలు టన్ను గరిష్టంగా రూ.15వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఇన్‌చార్జ్ కార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. కనిష్టంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.12వేల పలికాయని వివరించారు. మార్కెట్‌కు మొత్తంగా 82 టన్నుల చీనీ కాయలు వచ్చాయని పేర్కొన్నారు.

టమోటా కిలో రూ.22

అనంతపురం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో మంగళవారం టమోటాలు కిలో రూ.22తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనిష్ఠ ధర రూ.10, సరాసరి ధర రూ.17తో విక్రయాలు జరిగాయన్నారు. మార్కెట్‌కు 2,250 టన్నుల టమోటాల వచ్చినట్లు పేర్కొన్నారు.



ఉల్లికంటిపల్లి ముఖచిత్రం

నిలిచిపోయిన అంగన్‌వాడీ కేంద్రం

నయాపైసా రాలేదు



మా ఊర్లో 136 ఇళ్లకు పునరావాసం కింద డబ్బులు వస్తాయని గ్రామానికి వచ్చిన రాజకీయ నాయకులు చెప్పడం తప్ప ఇంత వరకు నయాపైసా ఇచ్చింది లేదు. డబ్బులు రాకపోవడంతో చేసేది ఏమిలేక ఇళ్లు కట్టుకున్నాం. గ్రామంలో ఎక్కడా మౌలిక సదుపాయలు లేవు. ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులు రావడంలేదు.

-మోటసాని గంగమ్మ, ఉల్లికంటిపల్లి

ఎన్నేళ్లీ కన్నీళ్లు..!

'చాగల్లు' ముంపులో ఉల్లికంటిపల్లి

- నేటికీ అందని పునరావాస ప్యాకేజీ
- 13 ఏళ్లుగా నిరీక్షిస్తున్న గ్రామస్థులు

శింగనమల, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పునరావాస సాయం కోసం మండలంలోని ఉల్లికంటిపల్లి ప్రజలు 13ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా తమ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామ సమీపంలో చాగల్లు రిజర్వాయర్ నిర్మించడంతో ఊరు మొత్తం ముంపునకు గురవుతోంది. దీంతో ప్రజలు ఇళ్లు, పొలాలు కోల్పోయారు. అప్పటి ప్రభుత్వం పునరావాసం కింద గ్రామంలోని 150 కుటుంబాలకు నష్టపరిహారం అందజేసింది. పునరావాసం కింద 136 కుటుంబాలకు గ్రామానికి సమీపంలో 5 సెంట్లు చెప్పున ఇంటిస్థలాలు ఇచ్చారు. ఆర్అర్ చట్టం-2013 ప్రకారం రావాల్సిన ఇంటి నష్టపరిహారం, రోడ్డు, బడి, గుడి తదితర మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో కల్పించలేదు. అయితే మండలంలో ఏ ఎన్నికలు వచ్చినా రాజకీయ నాయకులకు ఉల్లికంటిపల్లి సమస్య మాత్రం ప్రచారాస్త్రంగా మారుతోంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మాజీ ఎమ్మెల్యేలు సాకే శైలజానాథ్, యామినీబాల, జొన్నలగడ్డ పద్మావతి వరకు బాధితులకు హామీ ఇచ్చారు. నేటికీ పరిహారం మాత్రం ఇవ్వలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా ఉన్న తమ సమస్యకు కూటమి ప్రభుత్వమైనా పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇంటికి రూ.10 లక్షలు ఇవ్వాలి

పునరావాస ప్యాకేజీ కింద ఇంటికి రూ.7లక్షలు ఇస్తామని అప్పట్లో అధికారులు తెలిపారు. 136 ఇళ్లకు గ్రామంలో మౌలిక సదుపాయాల కోసం రూ.9.5 కోట్లు అంచనా వేశారు. అయితే ఇంతవరకు నయా పైసా రాలేదని గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇంటికి రూ.10 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నారు. ప్యాకేజీ విషయం ప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.



సీసీ రోడ్డులేని ఉల్లికంటిపల్లి

సీఎం దృష్టికి తీసుకెళ్లా



ఉల్లికంటిపల్లి గ్రామానికి పునరావాస ప్యాకేజీ విషయంలో పలు సార్లు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకు వెళ్లా. పునరావాసం ప్యాకేజీ వివరాలను ఇప్పటికే ఇచ్చాం. ఉల్లికంటిపల్లి గ్రామ ప్రజలకు సీఎం న్యాయం చేస్తాడనే నమ్మకం, భరోసా ఉన్నాయి.

-బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్యే, శింగనమల

లోకేశ్ హామీతో...

మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఉల్లికంటిపల్లి గ్రామం మీదగా సాగినప్పుడు గ్రామస్థులు అందరు ఆయన్ను కలిసి పునరావాస ప్యాకేజీపై వినతి పత్రం ఇచ్చారు. దాదాపు అరగంటసేపు గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించిన లోకేశ్ తాము అధికారంలోకి రాగానే పునరావాసం ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేశ్‌పై తమకు నమ్మకం ఉందని, తమ సమస్య తప్పకుండా పరిష్కారం అవుతుందని వారు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు సైతం వందశాతం ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారని, తప్పకుండా నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉల్లికంటిపల్లి వాసులు (ఫైల్)

గుడి, బడికి స్థలం ఇవ్వలేదు



మా గ్రామానికి సంబంధించి కొండ ప్రాంతంలో 13ఏళ్ల కిందట ఒక్కో ఇంటికి ఐదు సెంట్లు స్థలాన్ని ఇచ్చారు. అయితే బడి, గుడికి మాత్రం స్థలం ఇవ్వలేదు. ఎలాగూ బడి లేదు. కనీసం గుడి కావాలని కొండలో మేమే చందాలు వేసుకుని అమ్మవారిని పెట్టి పూజలు చేస్తున్నాం.

-మైలా రవిశంకర్, ఉల్లికంటిపల్లి

ఐసీడీఎస్ పీడీ సస్పెన్షన్

- శిశుగృహలో శిశువు మరణాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం

అనంతపురం వైద్యం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): శిశుగృహలో ఓ శిశువు మృతికి ఐసీడీఎస్ పీడీ ఎం.నాగమణిని బాధ్యులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసింది. మూడు నెలలపాటు సస్పెన్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎవరినీ ఇన్‌చార్జ్ పీడీగా నియమించలేదు. సస్పెండ్ అయిన నాగమణి కార్యాలయంలోనే ఉండాలని, ఉన్నతాధికారుల ముందస్తు అనుమతిలేకుండా వెళ్లకూడదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈనెల 3న విరేచనాల కారణంగానే శిశువు మృతిచెందినట్లు నివేదికలో చూపారని ఉత్తర్వుల్లో వివరించారు.

తరువాత ఎవరో..?

శిశువు మృతి కారణాలపై త్రిసభ్య సంఘం నుంచి మాతా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌తో పాటు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ వరకు ఎవరి స్థాయిలో వారు విచారణ నిర్వహించారు. పలుకోణాల్లో అధికారులు, సిబ్బందిని ప్రశ్నించారు. శిశుగృహ కేంద్రం మేనేజర్, ఆయాలు, సోషల్ వర్కర్, నర్స్, వాచ్‌మన్ నుంచి పర్యవేక్షణ అధికారులైన డీసీఎం, పీడీ వరకు ఆది, సోమవారాల్లో విడివిగా విచారించారు. అదేవిధంగా మంగళవారం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకెళ్లి పీడియాట్రిక్స్ విభాగం డాక్టర్లు, సూపరింటెండెంట్‌ను కలిసి శిశువు ఆరోగ్య వివరాలను సేకరించారు. శిశువు మృతిచెందకముందు అనారోగ్య కారణాలతో శిశుకేంద్రం నుంచి ఎన్నిసార్లు ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఏఏ అనారోగ్య కారణాలతో శిశువు ఇబ్బందిపడ్డారు. మృతిచెందిన రోజు ఎలా ఉన్నారు వంటి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన కొన్నిగంటలకే పీడీపై వేటు పడింది. అయితే ఇంకా ఎవరెవరిపై భవిష్యత్తులో వేటు పడనుందోనని చర్చ సాగుతోంది.



ఐసీడీఎస్ పీడీ నాగమణి

పశు వైద్యాధికారి

పైసల వేట..!

- ప్రతి పనికీ కాసులిచ్చుకోవాల్సిందే
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పాడి రైతులు



అనంతపురం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ పశువైద్యాధికారి పైసలిస్తేనే పని చేస్తారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పశువులకు ఆరోగ్య పత్రం ఇవ్వాలన్నా.. చనిపోయిన వాటికి పోస్టుమార్టం చేయాలన్నా కాసులు ఇచ్చుకోవాల్సిందేనట. రైతులు మాట్లాడితే దురుసుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ఆ శాఖలోని ఓ ఉన్నతాధికారి అండతోనే రెచ్చిపోతున్నట్లు చర్చ సాగుతోంది.

తేదీ వేసేందుకు రూ.వెయ్యి..

పాడి రైతుల సహాయార్థం కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డు అందిస్తోంది. ఆ కార్డు ఉన్న రైతులకు బ్యాంకుల్లో 4 శాతం వడ్డీతో రుణాలు ఇస్తారు. ఇందుకు పశువైద్యాధికారులు హెల్త్ సర్టిఫికెట్ (ఆరోగ్య పత్రం) ఇవ్వాల్సి ఉంటుంది. సర్టిఫికెట్‌లో పాడి పశువులకు ఉన్న ఇన్సూరెన్స్ ట్యాగ్‌ల ఆధారంగా ఏ జాతి ఆవు, వయసు, ఎన్ని లీటర్లు పాలు ఇస్తుంది, రంగు తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మండలంలోని పది గ్రామాలకుపైగా సదరు పశువైద్యాధికారి పరిధిలోకి వస్తాయి. ప్రతి సంతకానికి ఓ రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పాడి పశువుల సంఖ్యకు అనుగుణంగా రూ.వెయ్యి మొదలుకుని, రూ.5వేల వరకు వసూలు చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రెండు వారాల కిందట ఆ రైతు నుంచి సదరు వైద్యాధికారి సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.3,500 తీసుకున్నారట. ఆ సర్టిఫికెట్‌లో తేదీ లేదని బ్యాంకు అధికారులు చెప్పడంతో రైతు తిరిగి వైద్యాధికారి వద్దకెళ్లాడు. మార్పు చేసి ఇచ్చినందుకు మరో రూ.వెయ్యి పుచ్చుకున్నట్లు తెలుస్తోంది. పశువుల పోస్టుమార్టంలో కూడా వసూళ్లకు పాల్పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. పశువుల మందుల విషయంలో కూడా బయట కొనుగోలుకే ప్రాధాన్యం ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం సాధించిన అనతి కాలంలోనే ఈ అధికారి వసూళ్ల వేటలో పడినట్లు తెలుస్తోంది.

రైతులతో దురుసు ప్రవర్తన

పశువైద్యాధికారి వసూళ్ల వేటలోనే కాదు.. వ్యక్తిగతంగానూ దూకుడుగా వ్యవహరిస్తూ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ శాఖ ఉన్నతాధికారి అండతోనే చెలరేగిపోతున్నట్లు తెలుస్తోంది. రైతులు మాట్లాడితే.. 'ఉన్నతాధికారితో మాట్లాడతావా.. మీరు ఫోన్ చేస్తారా.. నన్ను చేయమంటారా..' అంటూ ఆస్పత్రికి వచ్చిన వారితో దురుసుగా మాట్లాడతారని రైతులు అంటున్నారు. ప్రస్తుతం కూడా మరో ఉన్నతాధికారి.. వసూళ్ల సారుకి వత్తాసు పలుకుతూ, వెనకేసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆ అధికారి మరింత పేట్రేగిపోతున్నట్లు గ్రామాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు.. ఆ అధికారి తీరుపై ఫిర్యాదు చేశారు.

పంచాయతీ సిబ్బందికి నేటి నుంచి శిక్షణ

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులు సమకూర్చుకోవడంపై సిబ్బందికి బుధవారం నుంచి మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఒక పంచాయతీ కార్యదర్శి చొప్పున మొత్తం 63 మంది హాజరు కావాలన్నారు. స్థానిక ఆర్డీటీ ఎకాలజీ సెంటర్‌లో కార్యక్రమానికి ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు.

ఏటా ఇంతే..!

(5వ పేజీ తరువాయి)

తగ్గ దిగుబడులు మాత్రం రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో మరింత అప్పుల్లో కూరుకుపోవడం ఖాయమని చెబుతున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల వ్యాప్తంగా 6 వేల హెక్టార్లకు పైబడి వేరుశనగ సాగు చేశారు. పదును వానలేక పంటంతా ఎండిపోతోంది. కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులకు నీరు వస్తే కనీసం బోరు బావుల ద్వారానైనా పంటలు పండించుకుంటామని మండల రైతులు చెబుతున్నారు. ఈ సారి బలమైన వర్షం కురవకపోవడంతో ఇప్పటికే పశువుల మేత కూడా కరువైపోయి, తాగేందుకు చుక్కనీరు కూడా అటవీ ప్రాంతంలో దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి కుందుర్పి కాలువకు నీళ్లు వదిలి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

అప్పులు తీరుతాయనుకుంటే..



పిల్లల చదువుల కోసం చేసిన అప్పులు తీరుతాయనే ఆశతో ఖరీఫ్‌లో వేరుశనగ పంటను సాగు చేశా. 8 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేసినా పంట ఏ మాత్రం చేతికి అందడం లేదు. సుమారు రూ. 2 లక్షలు పైబడి ఖర్చు పెట్టా. పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేదు. మాలాంటి రైతులు గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు.

-మహేశ్, వేరుశనగ రైతు, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

సాగునీరు అందిస్తేనే..



బీటీపీ నుంచి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులకు నీరు అందిస్తేనే కుందుర్పి ప్రాంత రైతులు బాగుపడతారు. వర్షానికి వేసిన వేరుశనగ పంటంతా నిట్టనిలువునా ఎండిపోతోంది. బోరు బావుల్లో కూడా నీటి మట్టం తగ్గింది. వర్షాధార పంటలు నమ్ముకోలేక మాకున్న 5 ఎకరాల్లో బోరుబావుల కింద పండ్లమొక్కలు సాగు చేశా. వాటికి కూడా నీరందించడం కష్టం అవుతోంది.

-హరిదాసులు, రైతు, కుందుర్పి

అనంతలో రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడాపోటీలు

నవంబరు 7న ప్రారంభం.. ఏర్పాట్లు చేయండి: కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలకు అనంత వేదిక కానుంది. జిల్లాలో నవంబరు 7, 8, 9 తేదీల్లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం అన్ని వసతులు కల్పించాలన్నారు. ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. సమావేశంలో డీఆర్వో మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డీఎంహెచ్ఓ ఈబీ దేవి పాల్గొన్నారు.



సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నేళ్లో వేచిన ఉదయం

నేడు గ్రేడ్-5 కార్యదర్శులకు ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్

ఏళ్ల తరువాత ప్రమోషన్లపై హర్షం

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులు ఏళ్లుగా ఉద్యోగోన్నతులకు నోచుకోలేదు. వారి గురించి పట్టించుకునే వారు లేరు. అలాంటివారి మోములో కూటమి ప్రభుత్వం ఆనందం నింపింది. ఉద్యోగోన్నతులు కల్పిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని 155 మంది గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 4గా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు. అందుకు సంబంధించిన కౌన్సెలింగ్ బుధవారం అనంతపురంలోని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కార్యాలయంలో చేపట్టనున్నారు. ఏళ్లుగా ఉద్యోగోన్నతులు కల్పించక తీవ్ర నిరాశలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు అవకాశం కల్పిస్తుండడంలో వారి ఆనందానికి అవధుల్లేవు.



డీపీఓ కార్యాలయం

అందరికీ ఆనందం

పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్ కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది. ఈ ఏడాదిలో వరుసగా ఉద్యోగోన్నతులు కల్పిస్తోంది. తొలుత 10 మంది సీనియర్ గ్రేడ్-1 కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీఓలుగా ఉద్యోగోన్నతి కల్పించి, కమిషనర్ కార్యాలయానికి ఏసీఆర్ పంపారు. ఆ మేరకు స్థానిక అధికారులు ప్లేస్‌మెంట్స్ కేటాయించారు. దీంతో గ్రేడ్-2 కార్యదర్శులకు గ్రేడ్-1గా ఉద్యోగోన్నతి కల్పించడానికి మార్గం సుగమమైంది. డిప్యూటీ ఎంపీడీఓలుగా వెళ్లిన వారి స్థానాల్లో 10 మంది గ్రేడ్-2 కార్యదర్శులకు ఉద్యోగోన్నతి కల్పించారు. అప్పటికే ఖాళీగా ఉన్న వాటితోపాటు, ఉద్యోగోన్నతుల ద్వారా ఖాళీ అయిన వాటిని కలుపుకుని 44 మందికి గ్రేడ్-3 కార్యదర్శులకు గ్రేడ్-2గా ఉద్యోగోన్నతి కల్పించారు. గ్రేడ్-4 కార్యదర్శుల బాధలు అన్నీ ఇన్నీ కావు. పదేళ్లుగా ప్రమోషన్ లేక ఉద్యోగంపైనే పలువురిలో ఆసక్తి సన్నగిల్లింది. ఈ పరిస్థితుల్లో వారి ఉద్యోగోన్నతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ మేరకు 46 మందికి గ్రేడ్-4 నుంచి గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించారు. పంచాయతీ వ్యవస్థ నాలుగు గ్రేడ్స్ వరకే ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అమలు చేయడంలో భాగంగా గ్రేడ్-5, గ్రేడ్-6 కార్యదర్శులను నియమించింది. దీంతో ఇప్పటికే గ్రేడ్-4 కార్యదర్శులకు సంబంధించి ఖాళీగా ఉన్న స్థానాలతోపాటు ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన వాటిని కలుపుకుని ఏకంగా 155 మంది గ్రేడ్-5 కార్యదర్శులకు గ్రేడ్-4గా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు. ఆ మేరకు జాబితా కూడా రూపొందించారు. బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక డీపీఓలో ఉమ్మడి జిల్లాలోని డీపీఓలు, డీఎల్‌పీఓలు కౌన్సెలింగ్ నిర్వహించి, ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టనున్నారు. నేల రోజుల్లోపే గ్రేడ్-6 కార్యదర్శులకు గ్రేడ్-5గా ఉద్యోగోన్నతులు కల్పించనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. సచివాలయ వ్యవస్థపై పలు అనుమానాలతో ఉన్న సిబ్బందికి సైతం ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టడం ద్వారా భరోసా ఇచ్చినట్లయిందని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రేడ్-1 కార్యదర్శుల నుంచి డిప్యూటీ ఎంపీడీఓల ఉద్యోగోన్నతులకు సంబంధించి రేండో జాబితా దాదాపు 30 మందితో ఇప్పటికే సిద్ధం చేశారు. వారంలోపే వారికి కూడా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

కొనేవారేరీ?

వారంలోనే పడిపోయిన ధర

ఆందోళనలో మొక్కజొన్న రైతులు



మార్కెట్ యార్డులో మొక్కజొన్న ధాన్యాన్ని ఆరబోసిన రైతులు

ఉరవకొండ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గిట్టుబాటు ధరలేక మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే ధరలు అమాంతం పడిపోయాయి. నాణ్యతలేదని పేచీ పెడుతుండటంతో వ్యాపారులు చెప్పిన రేటుకు అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఉరవకొండ డివిజన్‌లో 1326 హెక్టార్లలో మొక్క జొన్న సాగు చేశారు. ఉరవకొండలో 490, వజ్రకరూరులో 653, విడపనకల్లులో 185, గుంతకల్లులో 645హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేశారు. ప్రస్తుతం క్వింటా రూ.2వేలకు మించి ధర పలకడం లేదు. గత ఏడాది ఇదే సమయంలో క్వింటా రూ.2600కు పైగా ఉండేది. ఈ ఏడాది ఆరంభంలో కూడా ధర బాగానే ఉన్నా వారం రోజుల వ్యవధిలోనే పూర్తిగా తగ్గిపోయింది. పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా కొనే వారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మొక్కజొన్న ధాన్యం తడిసి రంగు మారిందన్నారు. ఎకరాకు రూ.40వేల దాకా పెట్టుబడి పెట్టామని, క్వింటా రూ.2వేలు ధర ఉంటే పెట్టుబడి కూడా రాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట బాగా పండితే ఎకరాకు 15 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని వారు తెలిపారు. ధరలు ఇలాగే కొనసాగితే నష్టము, అప్పులే మిగులుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరను ప్రకటించాలన్నారు.

ఎదురు చూస్తున్నాం



పది రోజుల నుంచి మార్కెట్ యార్డులో మొక్కజొన్న గింజలను రాశులు పోసుకుని, కొనేవారి కోసం ఎదురు చూస్తున్నాం. నాలుగు ఎకరాల్లో మొక్క జొన్న పంటను సాగు చేశాం. ఇటీవల కురిసిన వర్షాలకు పంట తడిసి, దెబ్బతింది. వ్యాపారులకు అమ్ముదామనుకుంటే అడిగేవారు లేరు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

- రాజశేఖర్, రైతు, లత్తవరం

అడిగేవారు లేరు



వారం రోజులు వ్యవధిలోనే ధరలు పూర్తిగా పడిపోయాయి. అమ్ముకుందామంటే కొనేవారులేరు. మిర్చి పంట సాగు చేసి నష్టపోయామని, పంట మార్పిడి చేసి మొక్కజొన్న సాగు చేస్తే ఈ సారి నష్టాలు తప్పడం లేదు. 2 ఎకరాల్లో పంటను సాగు చేశా. 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కొనేవారి కోసం ఎదురుచూస్తున్నాం.

- ఎర్రిస్వామి, రైతు, ఉరవకొండ

పోలీసులకు సవాల్..!

వరుస చోరీలతో బెంబేలెత్తిస్తున్న దొంగలు

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

గస్తీ, నిఘా పెంచాలంటున్న ప్రజలు



ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో వరుసగా జరుగుతున్న చోరీలు పోలీసులకు సవాల్‌గా మారాయి. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు కొల్లగొడుతున్నారు. దేవుడంటే ఏమాత్రం భయం లేకుండా ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. పట్టణంలోనే కాదు మండల కేంద్రాల్లో సైతం పట్టపగలే చోరీలకు పాల్పడుతున్నారు. నగలు, డబ్బుతో పాటు ద్విచక్ర వాహనాలను సైతం ఎత్తుకెళ్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా చోరీలు జరుగుతుండటంతో ప్రజలు ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లాలంటేనే హడలిపోతున్నారు.



ముదిగుబ్బలోని బూదలమ్మ దేవాలయంలో పగులగొట్టిన హుండీ (ఫైల్)



నాయీ బ్రాహ్మణ కాలనీలో చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ముదిగుబ్బ సీఐ (ఫైల్)

తగ్గిన నిఘా?

దొంగలు రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతుండటం పోలీసులకు సవాలుగా మారింది. రాత్రుళ్లు పోలీసుల గస్తీ లేకపోవడం, పాత నేరస్తులపై నిఘా తగ్గడం, నిర్లక్ష్య ధోరణి వల్ల దొంగలు వరుస దొంగతనాలతో చెలరేగిపోతున్నారు. పోలీసు శాఖ అమలు చేస్తున్న లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అటకెక్కింది. పోలీసులు సైరన్ లేని వాహనాల్లో తిరుగుతుండటంతో దొంగలు నిర్భయంగా తమ పని కానిచ్చేస్తున్నారు. దొంగతనాలు జరిగినా సొమ్ము రికవరీ చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

మచ్చుకు కొన్ని..

- గత నెల 8న ముదిగుబ్బ మండలం బూదనాంపల్లి గ్రామంలో బూదలమ్మ ఆలయంలో హుండీ పగలగొట్టి, అందులోని సొమ్ము ఎత్తుకెళ్లడంతో పాటూ సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు.
- గత నెల 17న ముదిగుబ్బలోని సాయినగర్‌లో జాకీర్ హుస్సేన్ ఇంటిలో పట్టపగలే బీరువా పగలగొట్టి 8 తులాల బంగారం చోరీ చేశారు.
- గత నెల 24న అర్ధరాత్రి సమయంలో ధర్మవరం శివారు లక్ష్మీచెన్నకేశవపురంలో గీతమ్మ ఇంట్లో బీరువా పగులగొట్టి రూ.10 లక్షల నగదు, తులం బంగారం చేశారు.
- గత నెల 28న ముదిగుబ్బలోని నాయీ బ్రాహ్మణ కాలనీలో రమణమ్మ ఇంట్లో అర్ధరాత్రి దొంగలు బీరువా పగులగొట్టి 6 తులాల బంగారం చోరీ చేశారు.

గస్తీ, నిఘా పెంచాలి



మండలంలో వరుసగా చోరీలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో పోలీసు గస్తీ, నిఘా పెంచాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గతంలో రాత్రి వేళల్లో సైరన్ ఉన్న వాహనంలో తిరుగుతూ పోలీసులు గస్తీ కాసేవారు. ఇప్పుడు అలాంటివి ఏవీ కనిపించడం లేదు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గస్తీని ముమ్మరం చేయాలి.

-చల్లా శ్రీనివాసులు, సీపీఐ మండల కార్యదర్శి, ముదిగుబ్బ

నిఘా పెట్టాం : హేమంత్ కుమార్, డీఎస్పీ, ధర్మవరం



ఇటీవల కాలంలో జరుగుతున్న చోరీలపై ప్రత్యేక నిఘా ఉంచాం. నియోజకవర్గంలో రాత్రి సమయాల్లో దేవాలయాల వద్ద గస్తీ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించాం. రాత్రి సమయాల్లో అనుమానితులుగా ఉన్నవారిని ఎక్కడ ఉన్నారన్నదానిపై విచారణ చేస్తున్నాం. ముదిగుబ్బ, పట్నం, బత్తలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫింగర్‌ప్రింట్స్ డివైజర్స్ ఉన్నాయి. వాటి ద్వారా అనుమానితులను తనిఖీ చేస్తున్నాం. ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను కూడా వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం.

కృష్ణా, గోదావరి షట్లర్ల హవా

ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



విజేతలతో ఎమ్మెల్యే అమిలినేని, అసోసియేషన్ సభ్యులు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్-17 బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌లో కృష్ణా, గోదావరి జిల్లాల షట్లర్ల హవా కొనసాగింది. స్థానిక నాయక్‌నగర్‌లో మూడు రోజులపాటు సాగిన పోటీలు మంగళవారం ముగిశాయి. బాలుర సింగిల్స్‌లో శ్రీకర్ వెంకట్ ప్రణీత్ (తూర్పుగోదావరి) చాంపియన్‌గా అవతరించాడు. బాలికల సింగిల్స్‌లో కె గగనశ్రీ చౌదరి (కృష్ణా) విజేతగా నిలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో బోను అభిషేక్ (తూర్పుగోదావరి), కె గగన శ్రీ చౌదరి (కృష్ణా) ద్వయం ట్రోఫీని సొంతం చేసుకుంది. బాలికల డబుల్స్‌లో మోక్షజ్ఞ చెపెనా (శ్రీకాకుళం), రుత్వికా ఈదల (పశ్చిమ గోదావరి) గెలుపొందారు. బాలుర డబుల్స్‌లో బోను అభిషేక్ (తూర్పుగోదావరి), శ్రీకర్ వెంకట్ ప్రణీత్ (తూర్పుగోదావరి) జోడీ విజేతగా ఆవిర్భవించింది. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సింగిల్స్ విజేతలకు చెరో రూ.10వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గయ్యచౌదరి, జయకుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్వ్యూలు

అనంతపురం అర్బన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ శిక్షణ కోసం బుధవారం నుంచి ఈనెల 11 దాకా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం నగర శివారు పంగల్ రోడ్డు సమీపంలోని టీటీడీసీ కేంద్రంలో సీడాప్ ఆధ్వర్యంలో జరిగే ఇంటర్వ్యూలకు నిరుద్యోగ యువతి, యువకులు హాజరుకావాలన్నారు. ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేయడంతోపాటు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు అర్హులన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి 90 రోజులపాటు శిక్షణతోపాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత సర్టిఫికెట్‌తోపాటు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

అగ్నికి ఆహుతైన చీనీ తోట

500 చెట్లు దగ్ధం.. రూ.10 లక్షల నష్టం



కాలిపోయిన చీనీ చెట్లు



రైతు సురేష్

గార్లదిన్నె, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో చీనీ తోటకు నిప్పు అంటుకుని 500 చెట్లు కాలిపోయాయి. దీంతో దాదాపు రూ.10 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రైతు సురేష్ చీనీచెట్లు సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. 3 ఎకరాలలో డ్రిప్ సౌకర్యంతో ఐదు వందల చీనీచెట్లు సాగు చేశాడు. ఎనిమిదేళ్ల వయసున్న చెట్లు ప్రస్తుతం మంచి కాపు దశలో ఉన్నాయి. బోరుబావికి సరఫరా అయ్యే విద్యుత్ వైరు వైపు చెట్టు కొమ్మలు విరిగి పడటంతో విద్యుత్ తీగలు తెగి షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తించి తోటలోని డ్రిప్ వైర్లు, పైపులు, చీనీచెట్లు పూర్తిగా కాలిపోయాయి. చీనీతోటలో మంటలు వ్యాపిస్తున్న విషయం తెలుసుకున్న తోటి రైతులు బాధిత రైతు సురేష్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన హుటాహుటిన తోట వద్దకు చేరుకుని, బంధువులు, తోటి రైతుల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే చీనీ తోట, డ్రిప్ పైపులు పూర్తిగా కాలిపోయాయి. ఎంతో శ్రమించి కాపాడుకుంటున్న చీనీ చెట్లు కళ్లముందే బుగ్గి అవుతున్నా కాపాడుకోలేక ఆ రైతు బోరున విలపించాడు.



ఎంపికైన జిల్లా అథ్లెటిక్స్ జట్టు



టేబుల్ టెన్నిస్ జట్టు

జిల్లా జట్ల ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ జిల్లా అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్ జట్లను మంగళవారం ఎంపిక చేశారు. స్థానిక ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఎస్‌జీఎఫ్ అండర్-19 బాల, బాలికల అథ్లెటిక్స్, అశోక్‌నగర్‌లోని డీఎస్ఏ ఇండోర్‌స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్‌లో ఆయా విభాగాల్లో 40 మంది, టేబుల్ టెన్నిస్ అండర్-14, 17, 19 బాల, బాలికల విభాగాల్లో 38 మందిని ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓగా డాక్టర్ యుగంధర్

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారికి ఉద్యోగోన్నతి



డాక్టర్ యుగంధర్

అనంతపురం వైద్యం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఇమ్యునైజేషన్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ యుగంధర్‌కు ఉద్యోగోన్నతి లభించింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం డీఎంహెచ్‌ఓగా ప్రమోషన్‌పై నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ, ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓగా ఆయన పనిచేశారు. ఉద్యోగోన్నతి పొందిన ఆయనకు పలువురు డాక్టర్లు, అధికారులు అభినందనలు తెలిపారు.

వరల్డ్ కప్ మ్యాచ్‌లకు స్కోరర్‌గా తాడిపత్రి వాసి



వినయ్

తాడిపత్రి, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో ఈనెల 9నుంచి 26వతేదీ వరకు నిర్వహించే ఐసీసీ మహిళల క్రికెట్ వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌లకు తాడిపత్రికి చెందిన బిందెల వినయ్ స్కోరర్‌గా ఎంపికయ్యాడని తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సాదిక్‌వలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. వినయ్ తాడిపత్రి నుంచి మొదటిసారిగా వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌కు స్కోరర్‌గా ఎంపికవడం హర్షణీయమన్నారు. గతంలో వినయ్ తాడిపత్రి ఆర్డీటీ సబ్‌సెంటర్ తరఫున క్రికెట్ ఆడారు. అనంతపురం తరఫున అండర్-16, 19 విభాగాల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఆరేడేళ్లుగా అంపైర్‌గా, స్కోరర్‌గా రాణిస్తున్నారు. వినయ్ ప్రస్తుతం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో స్కోరర్‌గా సేవలు అందిస్తున్నారు.

నీటిశుద్ధి కేంద్రం తనిఖీ



నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆడిట్ సిబ్బంది

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లా పర్యటనలో ఉన్న ఏజీ ఆడిట్ బృందం మంగళవారం తాడిపత్రి మండలంలోని బాలపుకోన నీటిశుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసింది. నీటి శుద్ధి ప్రక్రియకు సంబంధించి సంబంధిత డీఈ రామభూపాల్‌రెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అప్పగించనున్నట్లు బృందం సభ్యుడు చంద్రదీప్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మహేష్‌బాబు, కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థిని



సంధ్య

ఆత్మకూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేజీబీవీ విద్యార్థిని సంధ్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఓ లీమారోస్ మంగళవారం తెలిపారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన నిర్వహించిన ఎంపిక పోటీల్లో హైజంప్ విభాగంలో విజేతగా నిలిచిన సంధ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. సంధ్యను అభినందించారు.

జిల్లాకు ఇద్దరు సీపీఓలు

విధుల్లో చేరిన శారద, ప్రభాకర్



శారద



ప్రభాకర్

అనంతపురం వైద్యం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాకు ఇద్దరు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్(సీపీఓ)లను ప్రభుత్వం నియమించింది. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తాజాగా నిర్వహించిన ఉద్యోగోన్నతుల్లో భాగంగా శారద, ప్రభాకర్‌ను జిల్లాకు కేటాయించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు శారదను నియమించారు. సర్వజన వైద్యశాలతోపాటు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు సంబంధించిన ఫార్మసీని ప్రభాకర్ పర్యవేక్షిస్తారు. డీఎంహెచ్‌ఓ పరిధిలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసీని శారద పర్యవేక్షిస్తారు. కడప స్విమ్స్‌నుంచి శారద, తిరుపతి రుయా నుంచి ప్రభాకర్ వచ్చారు. గత ఆరేళ్లలో ఫార్మసీ విభాగంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త సీపీఓలైనా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగిస్తారా.. అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

జిల్లా జైలు ఏఎస్పీగా వేణుగోపాల్ రెడ్డి

చిత్తూరు సిటీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ డి.వేణుగోపాల్‌రెడ్డికి అనంతపురం జిల్లా జైలు అడిషనల్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎస్ఐ మందలించాడని ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

సోమందేపల్లి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఎస్ఐ మందలించాడన్న మనస్తాపంతో మండలంలోని వెలగమాకులపల్లి తండాకు చెందిన అశ్వత్థనాయక్ మంగళవారం ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన అతడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం హిందూపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అశ్వత్థనాయక్ ప్రస్తుతం చెన్నేకొత్తపల్లిలో ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అశ్వత్థనాయక్ భార్య గతనెల 11వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేయకపోవడంతో బాధితుడు ప్రజాపరిష్కార వేదికలో డీఎస్పీ నరసింగప్పను కలిసి ఫిర్యాదు చేశాడు. దీంతో తనపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ ఎస్ఐ రమేష్ తనను బెదిరించాడని బాధితుడు వాపోయాడు. స్టేషన్‌కు వెళ్లిన తనపై దాడి చేయడంతోపాటు దూషించాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్వగ్రామానికి చేరుకుని, విషద్రావకం తాగాడు. ఈ విషయమై ఎస్ఐ రమేష్‌ను వివరణ కోరగా.. భార్యాభర్తల మధ్య గొడవలు ఉన్నాయనీ, ఈ నేపథ్యంలో ఆమె ఇది వరకే ఇంటినుంచి వెళ్లిపోగా తీసుకొచ్చి, సర్దిచెప్పి అతడితో పంపామన్నారు. ప్రస్తుతం ఆమె డబ్బు, నగలతో వెళ్లిపోయిందని తెలియడంతో ఆమె కోసం గాలిస్తున్నామన్నారు. అశ్వత్థనాయక్ పోలీసు స్టేషన్‌కు వచ్చి తమ పనితీరును తప్పుపట్టడంతో మందలించానన్నారు. ఆత్మహత్యకు యత్నించడంపై అతడిపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు ఉద్యానశాఖ జేడీ రాక

గార్లదిన్నె, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ దేవమునిరెడ్డి బుధవారం గార్లదిన్నె మండలానికి వస్తున్నట్లు ఆ శాఖ అధికారి రత్నకుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. చీనీతోటల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సోకిన తెగుళ్లపై రైతులతో చర్చిస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తిరుపతి జిల్లా నుంచి సైంటిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి కూడా వస్తున్నట్లు తెలిపారు. చీనీరైతులు రైతుసేవా కేంద్రాల వద్దకు రావాలని కోరారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు మంగళకర విద్యార్థిని



ఎంపికైన విద్యార్థిని ప్రణవి

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని మంగళకర పాఠశాల విద్యార్థిని 2026లో ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ పెరేడ్‌కు ఎంపికై నట్లు మంగళకర విద్యాసంస్థల చైర్మన్ సురేష్‌కుమార్ తెలిపారు. మంగళకర పాఠశాలలో తొమ్మిదో తరగతి చదివే ప్రణవి ఇంటర్ బెటాలియన్ కాంపిటీషన్‌లో ఉమ్మడి జిల్లా నుంచి సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంపికై నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహించే ఆర్‌ఓసీ శిక్షణ శిబిరానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళకర ప్రిన్సిపాల్ బిందుజ, ఏఎస్ఓ మహమ్మద్‌మన్సూర్ తదితరులు విద్యార్థినిని అభినందించారు.

అభివృద్ధికి సహకరించండి

అధికారులతో ఎమ్మెల్యేలు శ్రావణిశ్రీ, ఎమ్మెస్ రాజు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెస్ రాజు

శింగనమల, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అలంకరాయునిపేట అభివృద్ధికి మండల స్థాయి అధికారుల సహకారం అవసరమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గ్రామంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇంటి వద్ద ఆయనతో కలిసి అభివృద్ధి పనులపై అధికారులతో బండారు శ్రావణిశ్రీ సమీక్షించారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఒక సామాన్యుడిగా వచ్చి నిధులు ఇవ్వమని జిల్లా కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెస్ రాజు, మండల, జిల్లా అధికారుల సహకారంతో అలంకరాయనిపేటను మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ మా గ్రామంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సహకారంతో ముందుకెళ్తామన్నారు. ఇప్పటికే విడుదల చేసిన నిధులతో గ్రామంలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంకా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి, మండల అధికారుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పర్యటించారు. రూ.60 లక్షల ప్రత్యేక నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటి ఎంపీడీఓ విజయ్‌కుమార్, డీఈ కృష్ణజ్యోతి, ఏఈలు రవీంద్రరెడ్డి, విజయ్‌కుమార్, నామాల శ్రీనివాసులు, ఎంఈఓ శివప్రసాద్, ఏపీఓ భాగ్యలక్ష్మి, దామోదర్, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

గంగదేవిపల్లిలో శ్రీసత్యసాయి జిల్లా బృందం



గంగదేవిపల్లిని సందర్శించిన ఏపీ బృందం

గీసుగొండ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని శ్రీ సత్యసాయి జిల్లా బృందం సందర్శించింది. బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ, కొత్తచెరువు మండలాల పరిధిలోని 7 గ్రామాలకు చెందిన 45 మంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ లీడర్‌లు ఆర్డీటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం, సాధించిన జాతీయస్థాయి అవార్డుల గురించి జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధి కొట్టె రమాదేవి, ధనలక్ష్మి, హనుమంతప్ప, సంజీవరెడ్డి, పద్మావతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఎక్సైజ్ కార్యాలయం తనిఖీ

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కార్యాలయాన్ని అనంతపురానికి చెందిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. అక్రమ మద్యం ఎక్కడున్నా కేసులు నమోదుచేయాలని ధర్మవరం సీఐ చంద్రమణికి సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎక్సైజ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, ధర్మవరం ఎక్సైజ్‌సీఐ చంద్రమణి, ఎస్ఐ చాంద్‌బాష, నాగరాజు పాల్గొన్నారు.

వేరుశనగ పంటకోత ప్రయోగాలు

ధర్మవరం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుణుతూరులో మంగళవారం రైతులు సాకే సాలమ్మ, వెంకటరామిరెడ్డికి చెందిన వేరుశనగ పొలాల్లో మండల ఏఓ ముస్తఫా, ఏఎస్ఓ లక్ష్మీనరసింహశర్మ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు చేపట్టారు. ఈ పంట కోత ప్రయోగాల్లో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో లెక్కించగా 1450గ్రాములు, 1320గ్రాముల పంట దిగుబడిని వచ్చినట్లు అధికారులు తెలిపారు. నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ చరిత, ఎంపీఈఓ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడండి: సీపీఐ

కదిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని సీపీఐ నాయకులు తహసీల్దార్ రెడ్డి శేఖర్‌ను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రెడ్డివారిపల్లికి సమీపంలో ఉన్న సంత స్థలం, కదిరి - తలుపుల రోడ్డులో ఉన్న సచివాలయం వద్ద ప్రభుత్వ భూమి అక్రమణలకు గురైందన్నారు. వెంటనే వాటిని రక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈశ్వరయ్య, అంజన్‌బాబు, ఎల్వీ రమణ, భరత్ కుమార్‌రెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న లక్ష్మణ్‌రావు

కదిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్యవైశ్య మందిరంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. సత్యసాయిబాబా సేవాసమితి, కదిరిశాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 240 జంటలు పాల్గొని పూజలు చేశారు. సత్యసాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు అర్. లక్ష్మణ్‌రావు హాజరై ప్రసంగించారు. దాదాపు 800 మందికి పైగా భక్తులు హాజరైనట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిసేవా సంస్థల ప్రతినిధులు కమలాత్రిపాఠి, సత్యనారాయణమూర్తి, సత్యసాయి బాబా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సి. విశ్వనాథ్‌రెడ్డి, కదిరి శాఖ సభ్యులు రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పౌర్ణమి వేడుకలు



అక్షరమణిమాల పారాయణం చేస్తున్న మహిళలు

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న రమణమహర్షి ఆశ్రమంలో మంగళవారం పౌర్ణమి వేడుకలను ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 11గంటలకు ఆశ్రమంలో అరుణాచల మహాదీపాన్ని ఆవునెయ్యితో వెలిగించారు. అనంతరం రమణ మహర్షి భక్తులు అక్షరమణిమాల పారాయణం చేశారు. సత్సంగ కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రమణ మహర్షిని దర్శించుకున్నారు.

సీఎంను కలిసిన శ్రీకాళహస్తి ట్రస్టు బోర్డు డైరెక్టర్



సీఎం చంద్రబాబును కలిసిన డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కుమారులు

కొత్తచెరువు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రమైన కొత్తచెరువుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీ టీసీ లక్ష్మీనారాయణ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును చిత్తూరు జిల్లా నారావారపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎం కు కృతజ్ఞతలు తెలిపినట్టు ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని ఆయన తెలిపారు. ఆయన వెంట కుమారులు సందీప్, సంతోష్ ఉన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకండి

తనకల్లు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండాలని కదిరి రూరల్ సీఐ నాగేంద్ర పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని దిగువ చెక్కవారిపల్లిలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళలు, పిల్లలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పోక్సో తదితర చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపి, పోలీసులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



శ్రీహరి(ఫైల్)

ముదిగుబ్బ, అక్టోబరు, 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దొరిగల్లు క్వార్టర్స్‌లో మంగళవారం సాయంత్రం శ్రీహరి(25) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ముదిగుబ్బ పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని దొరిగల్లు క్వార్టర్స్‌కు చెందిన సోమశేఖర్ కుమారుడు శ్రీహరి స్వగ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ, బొలెరో వాహనం బాడుగకు తిప్పుతూ జీవనం సాగించేవాడు. అయితే అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



కొత్తచెరువులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె



ధర్మవరంలో జనసేన నాయకులు చిలకం, టీసీ వరుణ్, భవాని

ఘనంగా వాల్మీకి జయంతి

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

మనిషి జీవిత సత్యాన్ని తెలిపే విధంగా వాల్మీకి మహర్షి రామాయణ మహా కావ్యాన్ని రచించారని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వారు మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా కొత్తచెరువుమండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహానికి పూల మాల వేసి పూజలు చేశారు. బుక్కపట్నంలోని వాల్మీకి రామాలయంలో పూజలు నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డితో పాటు అహుడా చైర్మన్ టీసీ వరుణ్, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు పూజలు చేశారు. ధర్మవరంరూరల్ మండలంలోని ఏలుకుంట్లలో కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక రాయలసీమ అధ్యక్షుడు కొట్వాల శ్రీరాములు హాజరయ్యారు. దర్శినమలలో జ్యోతులు, బోనాలను మహిళలు ఊరేగింపు తీసుకెళ్లి వాల్మీకి విగ్రహం వద్ద పూజలు చేశారు. కదిరి పట్టణంలో కోనేరు వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి తదితరులు పూజలు చేశారు. అలాగే తాడిమర్రి మండలం మరువ పల్లిలో జరిగిన కార్యక్రమంలో ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అలాగే ముదిగుబ్బలో, తలుపుల తహసీల్దార్ కార్యాల యంలో, పులిగిండ్లపల్లిలో, ఓబుళదేవరచెరువు మండలం మిట్టపల్లిలో, గాండ్లపెంట, నల్లచెరువు తహసీల్దార్ కార్యాలయాల్లో, నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లిలో వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు.



దర్శినమలలో జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వస్తున్న వాల్మీకులు



ధర్మవరంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకుడు హరీశ్‌బాబు తదితరులు



కదిరిలో పాల్గొన్న వాల్మీకి సేవా సంఘం నాయకులు

కూటమి ఐక్యతతో సుపరిపాలన

● ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె
● పుట్టపర్తి మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణస్వీకారం



చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న పూలశివ

కొత్తచెరువు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కూటమి పార్టీల ఐక్యతతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో పుట్టపర్తి నియోజకవర్గ మార్కెట్‌యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని, ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గత వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గాడిలో పెడుతున్నారన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. కావున చైర్మన్, వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్‌లు కలిసికట్టుగా మార్కెట్‌యార్డ్ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాపుసంఘం రాష్ట్ర డైరెక్టర్ రాయల్ మురళి, టీడీపీ నాయకులు అడపాల రామకృష్ణ, ఒలిపి శీన, హరిప్రసాద్, నాగేంద్రప్రసాద్, మాణిక్యం బాబా, సుబ్బరాయుడు, బండ్లపల్లి రాజు, వెంకటరెడ్డి, గూడా సోము, విజయ్, బీజేపీ నాయకులు శేషాద్రినాయుడు, గంగాధర్‌నాయుడు, రామానాయుడు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు



పరిటాల శ్రీరామ్ సమక్షంలో పార్టీలోకి చేరుతున్న వైసీపీ నాయకులు

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 37వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి అమర్, కిరణ్, సాయి మంగళవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ సమక్షంలో టీడీపీ లో చేరారు. వారు గతంలో కొన్ని కారణాల వల్ల టీడీపీ నుంచి వైసీపీలోకి చేరారు. అయితే ఆ పార్టీలో సముచిత స్థానం లేకపోవడంతో పరిటాలశ్రీరామ్ సమక్షంలో పట్టణంలోని టీడీపీ ఎర్రగుంట కార్యాలయంలో తిరిగి టీడీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారు పరిటాలశ్రీరామ్‌ను శాలువాతో సత్కరించారు.

బీజేపీలోకి పలువురు...



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లోనికోట, కురుబ వీధికిచెందిన బిల్లే నంద మిత్ర బృందం మంగళవారం హరీశ్‌బాబు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం హరీశ్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తీరును విమర్శించారు. వైద్య కళాశాలల నిర్మాణంపై, పీపీపీ విధానంపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబుళేశు, నాయకులు జింకాచంద్ర, గొట్లూరు చంద్ర, గుండాపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థినులకు బహుమతుల ప్రదానం

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఇటీవల వెలువడిన డిగ్రీ 2,4 సెమిస్టర్ ఫలితాలలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థినులకు వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం మంగళవారం బహుమతుల ప్రదానం చేసింది. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్దన్ ఆధ్వర్యంలో స్టాటిస్టిక్స్ సీనియర్ అధ్యాపకులు నరేశ్ విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కళాశాల ఇన్‌చార్జ్ రమేశ్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీశ్ పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

బత్తలపల్లి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జీఎస్టీపై ఎంపీడీఓ నరసింహనాయుడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ గా ఎంపీడీఓ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీని భారీగా తగ్గించిందని తెలిపారు. జీఎస్టీ తగ్గిన వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎంపీడీఓ క్రిష్టప్ప, పంచాయతి కార్యదర్శులు, ఉపాధి హమీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కదిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ తగ్గింపు ద్వారా ధరలు తగ్గడంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. స్థానిక పట్నం ఉన్నత పాఠశాలలో మంగళవారం జీఎస్టీ తగ్గింపుపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం జీఎస్టీ తగ్గింపుపై ఎంఈఓ చెన్నక్రిష్ణ విద్యార్థులకు తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు కుర్చీల వితరణ

ఓబుళదేవరచెరువు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండలంలోని గౌనిపల్లికి చెందిన సమాజ సేవకులు మల్లెల రమేష్ 10 కుర్చీలు వితరణగా అందించారు. వైద్యాధికారి భానుప్రకాశ్ నాయక్, ఆరోగ్య సిబ్బందికి మంగళవారం వాటిని అందజేశారు. ఆరోగ్య సిబ్బంది, వైద్యులు ఆయనను అభినందించారు. అలాగే సూ పర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై మండలంలోని గౌనిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి మల్లెల రమేష్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ బహుమతులు ప్రదానం చేశారు.

'స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి'

కదిరి అర్బన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): బీసీ వర్గీకరణతోనే బీసీ వర్గంలోని అన్ని కులాలవారికీ న్యాయం జరుగుతుందని జాతీయ బీసీ చైతన్య సమితి వ్యవస్థాప అధ్యక్షులు రమణ పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాల్లో అమలు చేసినట్టుగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఆయన మంగళవారం స్థానిక దివ్యాంగుల భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ వర్గీకరణ లేకపోవడంతో 80 శాతం బీసీ కులాల వారు కనీసం వార్డు మెంబర్లు కూడా కాలేకపోతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యంత వెనుకబడిన కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. బీసీల్లోని కొన్ని కులాలే రాజకీయాల్లో రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, వెంకటేష్, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు మలుపు

ధర్మవరం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం-అనంతపురం రహదారిలో చిగిచెర్ల సమీపంలోని మలుపు ప్రమాదకరంగా మారింది. చిగిచెర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ముందుభాగంలో రోడ్డు మలుపువద్ద కంపచెట్లు ఏపుగా పెరగడంతో రోడ్డు కని పించక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే పలువురు మృత్యువాతపడ్డారు. ప్రధానంగా ఎటువంటి సూచిక బోర్డులుగానీ, రక్షణ కవచంగా డివైడర్లు లేక పోవడంతో మలుపు వద్ద ద్విచక్రవాహనాలు అదుపుకాక కిందపడి పలువురు మృత్యువాతపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మలుపు వద్ద కంపచెట్లు తొలగించి, మలుపు కనిపించేలా సూచిక బోర్డులు, డివైడర్లను ఏర్పాటుచేయాలని వాహనదారులు కోరుతున్నారు.



చిగిచెర్ల వద్ద ప్రమాదకరంగా ఉన్న మలుపు

చెన్నకేశవ స్వామికి గరుడసేవ



గరుడవాహనంపై ఊరేగుతున్న లక్ష్మీచెన్నకేశవస్వామి

ధర్మవరంరూరల్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో గరుడ పౌర్ణమి సేవా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని గరుడ వాహనంపై స్వామివారిని ఆశీనులు చేసి పురవీధుల్లో ఊరేగించారు. పెద్దఎత్తున పట్టణ పురప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని గరుడసేవలో పాల్గొన్నా రు. ప్రతినెల పౌర్ణమి రోజున గరుడసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సీజేపై దాడికి యత్నం దారుణం

● పలువురు నాయకుల ఖండన

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి పాల్పడడం దారుణమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, సీనియర్ నాయకుడు ఎస్‌హెచ్ బాషా పేర్కొన్నారు. సీపీఎం స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏది ఏమైనా ప్రధాన న్యాయమూర్తిపై దాడిచేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్‌చేశారు.

● కదిరి: దేశ ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి యత్నించడం శోచనీయమని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు చెరుకూరి గంగులప్ప, రాంప్రసాద్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో అవరణలో వారు మంగళ వారం మాట్లాడారు. ఇటువంటి చర్యలు హేయమని మరో కార్యక్రమంలో అంబేడ్కర్ సమితి నాయకులు పేర్కొన్నారు. దాడికి యత్నించిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమితి నాయకులు హరిప్రసాద్, వేణుగోపాల్, దిల్షాద్, శ్రావణి, నసీమా తదితరులు పా ల్గొ న్నారు. ఇదే అంశాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు గంగా.దర్, రెడ్డెప్ప, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ ప్రకటన విడుదల చేశారు.

విధుల బహిష్కరణ

కదిరి లీగల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు న్యాయమూర్తికి జరిగిన అవమానకర ఘటనపై కదిరి న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదుల సంఘం కార్యాలయంలో మంగళవారం వారు సమావేశమై విధులు బహిష్కరిం చేందుకు తీర్మానా న్ని ఆమోదించారు. ఈ మేరకు తీర్మానం కాపీలను న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చౌడప్ప ఆధ్వర్యంలో స్థానిక కోర్టుల న్యాయాధికారులకు అందించి తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్‌కు
మొదటి మద్దతు మాదే

● పరిటాల శ్రీరామ్ ● వాల్మీకి మండపానికి భూమిపూజ



భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలంటూ మొదలైన పోరాటానికి మొదట మద్దతు పలికింది పరిటాల కుటుంబమే అని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కోసం మండపం ని ర్మాణానికి ఆయన మంగళవారం భూమిపూజ చేశారు. 25వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ భీమనేని ప్రసాద్‌నాయుడు వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు తన వంతుగా రూ.50వేలు చెక్కును శ్రీరామ్ చేతులమీదుగా వాల్మీకులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పరిటాల శ్రీరామ్ పూలమాల వేసి, అన్నదానంలో పాల్గొన్నారు. నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లి మహేశ్‌చౌదరి, పరిశే సుధాకర్, ఫణికుమార్, సందా రాఘవ, నాగూర్‌హుస్సేన్, వాల్మీకులు మద్దిలేటి, బోయ రవిచంద్ర, తలారి బాబు, బొట్టు కిష్ట, జింకల రాజన్న, చీమల రామాంజి, పూజామొబైల్ సాయి, టైలర్ గోపాల్, డిష్ లచ్చి, చీమల సూరి, చీమల నాగరాజు, అంగజాల వీరప్ప, చిన్నవీరన్న, అంకన్న, క్లస్టర్ రామాంజి, జనార్దన, పూజారి పోతలయ్య, బీమా, నరసింహులు, మరున హరి, ఆంజనేయులు, అంకె శ్రీరాములు, నాయకులు పురుషోత్తం గౌడ్, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, మాధవరెడ్డి, జింకా పురుషోత్తం, షేక్ చంద్ర, కొత్తపేట ఆది, రేనాటిశీన, జిలకర శీన, మార్కెట్ రహీం, గంగారపు రవి, ధనుంజయ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ తరహాలో అందరికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎర్రగుంట కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని 14 మంది లబ్ధిదారులకు రూ.9.05లక్షల విలువైన చెక్కులను ఆయన అందజేశారు. నాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లి మహేశ్ చౌదరి, పరిశే సుధాకర్, సందా రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి

● సీఐటీయూ నాయకుల డిమాండ్

కదిరి అర్బన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పట్నం పీహెచ్‌సీలో మంగళవారం ఆశాడే సందర్భంగా వైద్యాధికారి వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయమైన వారి సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సాంబశివ, ఆశా కార్యకర్త లు అంజనమ్మ, రమాదేవి, నాగలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రైలును పొడిగించండి

● డీఆర్‌ఎంకు వినతి

కదిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ - ధర్మవరం రైలును గుంతకల్లు వరకు పొడిగించాలని, రైలు సమయం మార్చాలని కిసాన్‌మోర్చా నాయకులు శరత్‌కుమార్ రెడ్డి కోరారు. గుంతకల్లులోని డీఆర్‌ఎం (ఆపరేషన్స్) శ్రవణ్‌కుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. గుంతకల్లు వరకు నర్సాపూర్ రైలును పొడిగిస్తే అనంతపురం, ధర్మవరం, కదిరి వాసులకు నెల్లూరు, ఒంగోలు ప్రాంతాలకు నేరుగా వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా రైలు సమయాలు మార్చాలని కోరారు.

లక్ష్యం దిశగా విద్యాభ్యాసం సాగాలి

అదనపు జిల్లా న్యాయాధికారి కంపల్లె శైలజ



షీల్డ్, మెడల్స్ అందుకున్న విద్యార్థులతో అదనపు జిల్లా న్యాయాధికారి

హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ఒకలక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా విద్యాభ్యాసం సాగించాలని అదనపు జిల్లా న్యాయాధికారి కంపల్లె శైలజ అన్నారు. మంగళవారం పట్టణంలోని రినోన్డ్ పాఠశాలలో ట్యాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. మంచి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించి ఉత్తమ పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాలతో విద్యాభ్యాసం సాగించాలన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ చాలా అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థి మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఆశయాలకు అనుగుణంగా చదువుకుని కలలు సహకారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది సంతోష్‌కుమారి, పాఠశాల నిర్వాహకులు ముస్తఫఅలీఖాన్, బీబీహాజిరా, సర్ఫరాజ్ అలీఖాన్, నజీమ తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తంరెడ్డి

చిలమత్తూరు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. వచ్చామా..వెళ్లామా అన్న రీతిలో సమావేశాలు నిర్వహించడం పాలకవర్గంతో పాటు అధికారులకు ఏడాది కాలంగా పరిపాటిగా మారింది. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ఎలాంటి చర్చలు లేకుండానే సభను అరగంటలో ముగించేశారు. ఎంపీపీ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే హాజరవడం విశేషం. మండల పరిషత్‌లో 15 మంది ప్రాదేశిక సభ్యులు ఉండగా, కేవలం ఆరుగురు మాత్రమే హాజరవడం చర్చనీయాంశమైంది. సమస్యలను అడిగేవారు లేకపోవడంతో సమావేశాన్ని తక్కువ సమయంలోనే ముగించేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమణమూర్తి, ఆర్ఐ నేలకోటప్ప, సర్పంచులు నీలూభాయి, మురళీమోహన్, జయశంకర రెడ్డి, తిరుమలేష్, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించండి: ఎంపీడీఓ



విద్యార్థులతో ఎంపీడీఓ తదితరులు

అమరాపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ రామారావు సూచించారు. మండల పరిధిలోని హేమావతి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మంగళవారం మొక్కలను నాటారు. సర్పంచ్ తిప్పేస్వామి, డిప్యూటీ ఎంపీడీఓ సుధాకర్, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, గొల్లమారనపల్లి రామచంద్ర, హెచ్ఎం నాగభూషణ తదితరులు మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ఒక్కో విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శివన్న, టెక్నికల్ అసిస్టెంట్ సుకుమార్, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, మాజీ సర్పంచ్ కుమారస్వామి పాల్గొన్నారు.

సర్వే చేయించి హద్దులు చూపండి

యాదవ సంఘం నాయకులు



వినతిపత్రం ఇస్తున్న యాదవ సంఘం నాయకులు

సోమందేపల్లి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవాలయ నిర్మాణానికి సంబంధించి కేటాయించిన స్థలాన్ని సర్వేచేయించి హద్దులు నిర్ణయించాలని యాదవ సంఘం నాయకులు మంగళవారం ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతికి వినతిపత్రం అందించారు. వేణుమాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ నాయకులు మహేష్, రాజగోపాల్, గోపాల్, రైతు సంఘం మండల అధ్యక్షులు హరిక్రిష్ణ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి, కమ్యూనిటీ హాల్‌కోసం గతంలో తమకు 59 సెంట్లనుగాను నక్కలగుట్ట కాలనీలో పొజిషన్ ఇచ్చారన్నారు. సర్వేనంబరు 145-1ఎ, 2సిలో ఈ స్థలాన్ని ప్రభుత్వం 2017లో కేటాయించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో స్థలానికి సంబంధించి సర్వేచేయించి హద్దులు చూపాలన్నారు.

'కళాకారులకు అండగా ఉంటాం'



చెక్కభజన కళాకారులతో టీడీపీ నాయకుడు త్రివేంద్రనాయుడు

పెనుకొండ టౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): చెక్కభజన కళాకారులకు మంత్రి సవిత ఎల్లవేళలా అండగా ఉంటుందని టీడీపీ నాయకులు త్రివేంద్రనాయుడు తెలిపారు. మంగళవారం మారుతినగర్ కాలనీలో జరిగిన చక్కభజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివేంద్రనాయుడును కళాకారులు పూలమాలలువేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చక్కభజన, ఇతర కళాకారులను ప్రోత్సహిస్తామన్నారు. డీజే, తదితర వాటితో ఇబ్బందిగా ఉందని, జానపద కళాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని అన్నారు. కళాకారులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళ మృతి

పరిగి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కాలువపల్లి గ్రామానికి చెందిన వివాహిత సిద్దగంగమ్మ (50) మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జమేదార్ శ్రీనివాసులు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేది. ఇంటిలో ఎవరూలేని సమయంలో ఇనుప దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు సమాచారం అందించగా కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని జమేదార్ తెలిపారు.

మహర్షి వాల్మీకి జీవితం.. స్ఫూర్తిదాయకం



ర్యాలీలో పాల్గొన్న వాల్మీకి సంఘం, టీడీపీ నాయకులు

హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవితం స్ఫూర్తిదాయకం అని వక్తలు పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని పురంలో మంగళవారం ఘనంగా వేడులు నిర్వహించారు. వాల్మీకి సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా వాల్మీకి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి శ్రీకంఠపురం వాల్మీకి ఆలయంలో జరిగిన వేడుకలు, మిట్టమీదపల్లిలో జరిగిన వేడుకల్లో జ్యోతోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ రామాయణ రచయిత మహర్షి వాల్మీకి అన్నారు. ఈ సృష్టి ఉన్నంతకాలం వాల్మీకి జీవితం స్ఫూర్తినిస్తుందన్నారు. తపస్సుతో మహనీయుడిగా మారి ప్రపంచానికి జ్ఞానజ్యోతిగా వెలుగొందారన్నారు. వాల్మీకి ఆలయం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. చిన్నమార్కెట్‌లో ఏర్పాటుచేసిన వాల్మీకి చిత్రం ఆకట్టుకుంది. వందలాది మంది వాల్మీకి మహిళలు చిన్నమార్కెట్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు జ్యోతులు ఊరేగించి సమర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, గౌరవాధ్యక్షులు ఆదినారాయణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్, పవన్‌కుమార్, ప్రదీప్, మంజునాథ్, నాగరాజు, లింగప్ప, సతీష్, ఎన్‌బీకే రాజు, ఆకుల సూర్యనారాయణ, నర్సింహులు, లోకేష్, బాబు, వైఎల్ శ్రీనివాసులు, ఆనంద్ నాయక్, పార్టీ కన్వీనర్ వెంకటేశ్, హెచ్ఎన్ రాము, మార్కెట్‌యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, నాయకులు నాగరాజు, అమర్నాథ్, చంద్రమోహన్, పరిమళ, మంజుల , డైమండ్ బాబా, రఘు, బాలాజీ, నవీన్ పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో వక్తలు



హిందూపురంలో జ్యోతులతో భారీ ర్యాలీగా వెళ్తున్న వాల్మీకులు



గుట్టూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకులు



లేపాక్షిలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



అమరాపురంలో వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ రామారావు తదితరులు



సోమందేపల్లిలో వాల్మీకి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న నాయకులు



గోరంట్లలో పాల్గొన్న సీఐ శేఖర్, ఎంపీడీఓ కమలాబాయి, నాయకులు బాలకృష్ణ చౌదరి, బోయ లక్ష్మీనారాయణ, సోమశేఖర్, నిమ్మలశ్రీధర్



పరిగిలో జ్యోతులు మోస్తున్న మహిళలు



బోయగేరిలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



సోమఘట్టలో జరిగిన వేడుకలో పాల్గొన్న వాల్మీకులు



పావగడలోని తహసీల్దార్ కార్యాలయంలో పాల్గొన్న అధికారులు

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు

● సీఐ జనార్దన్

చిలమత్తూరు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కోడూరు మన్రో తోపులో అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జనార్ధన్ హెచ్చరించారు. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రిలో ప్రచురితమైన 'ఆగని ఆక్రమణలు' కథనం ప్రచురితమైంది. దీంతో ఎంపీడీఓ రమణమూర్తి, గ్రామ సర్పంచ్ మురళీమోహన్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ సీఐ జనార్ధన్‌కి కబ్జాలకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదు చేశారు. ఆయన ఎస్ఐ మునీర్ అహమ్మద్‌తో కలిసి కోడూరు మన్రో తోపులో జరుగుతున్న ఆక్రమణలను పరిశీలించారు. అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ కొందరు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌తో మన్రో తోపునకు సరిహద్దులు గుర్తించి సరిహద్దుగా ట్రంచ్‌లు ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. తోపులో ఉన్న ఆలయ ప్రాంగణంలో ఎవరు ఆక్రమణలు చేసినా వారిపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు.



ఆలయం చుట్టూ ఆక్రమణలకు తావులేకుండా ట్రెంచ్ తవ్విస్తున్న పంచాయతీ అధికారులు

రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి

● డిప్యూటీ డీఎంహెచ్ఓ



వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో డిప్యూటీ డీఎంహెచ్ఓ

హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు సమ్మెలో ఉన్నారని, అయినా ఆస్పత్రికి వచ్చే రోగులకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి అన్నారు. మంగళవారం బసవనపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. వైద్యులు సమ్మెలో ఉండటంతో సూపర్‌వైజర్లు ఔట్‌పేషెంట్ సిబ్బంది అందరూ విధుల్లో ఉంటూ ఎలాంటి అంతరాయం లేకుండా రోగులకు వైద్యం అందించాలన్నారు. ఏవైనా ఇబ్బంది ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

'జీఎస్టీ ఫలాలు అందాలి'

హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): తగ్గిన జీఎస్టీ ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి చేరాలని తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. మంగళవారం సూపర్‌జీఎస్టీ సూపర్‌సేవింగ్స్ నినాదాలతో తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ రెవెన్యూ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తగ్గిన జీఎస్టీని ప్రతి దుకాణంలో అమలు చేయాలన్నారు. తగ్గిన జీఎస్టీపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీటీలు మైనుద్దీన్, హరిత, మెప్మా అధికారి గంగులయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ, (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు శివన్న, జయప్రకాశ్ జీఎస్టీ పన్ను విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ మూర్తి, అల్లాబకష్, జయప్రకాశ్, సుధారాణి, ఎన్ఎస్ఎస్ పీఓలు శ్రీలేఖ, శివన్న, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పథకాలపై అవగాహన కల్పించాలి'

గోరంట్ల అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని హస్తకళల రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్ అధికారులను కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ క్రాప్ బుకింగ్ విషయంలో గ్రామాల్లో రైతులు సహకరించడం లేదని యూరియా వాడకాన్ని రైతులు తగ్గించాలని ఏఓ శంకర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాబాయి పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

రొద్దం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్త బోయ ముత్యాలప్ప మృతికి నాయకులు నివాళులు అర్పించారు. మంగళవారం నారనాగేపల్లిలో నివాళులు అర్పించిన అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ నాగభూషణం, మనోహర్, లింగప్ప, లోకేష్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

మంత్రి పరామర్శ



డాక్టర్‌తో వివరాలు తెలుసుకుంటున్న మంత్రి

పెనుకొండ టౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఘర్షణలో గాయపడిన యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కేశవయ్య తమ్ముడు గోపాల్‌యాదవ్‌ను మంత్రి సవిత మంగళవారం పరామర్శించారు. అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి అక్కడకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఘర్షణకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం: ఎంపీడీఓ

గుడిబండ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని జమ్మలబండ పంచాయతీ బూదిపల్లి తండా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ కేశవరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మను నాయక్ తెలిపారు. మంగళవారం బూదిపల్లి తండా గ్రామవాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. స్పందించిన అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరి, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాశ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

పరిగి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): బెంగళూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జనసేన కార్యకర్త రమేష్(33) మృతిచెందినట్లు ఏఎస్ఐ బాలరాజు తెలిపారు. ఈనెల 3న ఊటకూరు బసవనపల్లి సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో రమేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో చికిత్సనిమిత్తం బెంగళూరుకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తుమ్మల మారెమ్మకు ప్రత్యేక పూజలు

గుడిబండ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గుడిబండలో వెలసిన తుమ్మలమారెమ్మ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి యత్నం హేయం

నిరసనలో న్యాయవాదులు




హిందూపురంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది బూటు విసిరిన ఘటనను నిరసిస్తూ హిందూపురంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిపై దాడికి పూనుకోవడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రజలు దేవాలయంగా భావించే న్యాయస్థానంలో ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. ఏదైనా ఉంటే న్యాయపరంగా చూడాలే తప్ప భౌతికదాడులకు దిగడం సబబుకాదన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజారెడ్డి, రఘునాథరెడ్డి, నాగప్ప, రామిరెడ్డి, హిదాయతుల్లా, గోపాల్, రవి, బాబా పాల్గొన్నారు.

పెనుకొండ, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి హేయమైనదని బహుజన చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది శివరామక్రిష్ణ అన్నారు. న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌వద్ద రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బాబుప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, రామాంజినప్ప, రామాంజినేయులు, ఎంఎస్ మూర్తి, ఆంథ్రోస్, సురేష్, హనుమంతు, లక్ష్మణ్‌నాయక్, హంటర్ ప్రసాద్ తులసీరామ్ పాల్గొన్నారు.

పరికరాల అందజేత


హిందూపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక శాఖకు గోళ్లాపురం పారిశ్రామికవాడలో ఉన్న బీకే స్టీల్ కాస్టింగ్స్ పరిశ్రమ ప్రతినిధులు అగ్నిభద్రత పరికరాలు అందజేశారు. మంగళవారం స్థానిక ఫైర్ స్టేషన్‌వద్ద అధికారి ప్రభాకర్‌కు పలు పరికరాలను అందించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఏఓ అలీ, సేఫ్టీ మేనేజర్ చాంద్‌బాష మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడేవిధంగా పరిశ్రమ తరుపున ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. అగ్నిమాపక శాఖ సమాజరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా అగ్నిభద్రత పరికరాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యానికి అధికారి ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.



పరికరాలను అందజేసిన పరిశ్రమ ప్రతినిధులు

'వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక కృషి'

గోరంట్ల అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని అటవీ శాఖ అధికారులు చంద్రనాయక్, రామకృష్ణ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 73వ జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతిలో వన్యప్రాణుల ప్రాముఖ్యత, మనుగడ, వాటి సంరక్షణను అధికారులు వివరించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది చిన్నప్పయ్య, హెచ్ఎం ఈశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు